క్లుప్తంగా

పశువుల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


పశువుల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు : మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణాలకు మంగళవారం ఎంపీడీఓ గిరిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, టీఏ స్రవంతి, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయకుడి ఆలయ వార్షికోత్సవం


పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ 14వ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మూలవిరాట్‌కి గోక్షీర అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజ, మంత్ర పుష్ప నీరాజనం, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అఖిలపక్ష సమావేశం

నేరేడుచర్ల : మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాపై మంగళవారం ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు బాల వెంకటేశ్వర్లు, ఇంజమూరి వెంకటయ్య, సిరికొండ నాగేశ్వర్‌రావు, విజయ్, నాగిరెడ్డి, రామకృష్ణ, సైదులు తదితరులు ఉన్నారు.

ఉద్యమకారుల పాదయాత్రకు ఘన స్వాగతం


పాదయాత్రలో మలిదశ ఉద్యమకారులు

గరిడేపల్లి : మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని మలిదశ ఉద్యమకారుడు మండవ నాగేశ్వరరావుగౌడ్ కోరారు. మలిదశ ఉద్యమకారుల హక్కుల సాధనకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ ఉద్యమకారులు చేపట్టిన పాదయాత్రకు మంగళవారం గరిడేపల్లిలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మేకపోతుల నర్సయ్య, జుట్టుకొండ వెంకటమ్మ, అంజి, వీరబాబు, లక్ష్మణ్, శేఖర్, జుట్టుకొండ మధు, గుండు రమేష్, వరకుమార్, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

హుజూర్‌నగర్ : తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా నాయకుడు ముత్తినేని వెంకటేశ్వరరావు కోరారు. మంగవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమంలో పాల్గొన్న పలువురు నిరుద్యోగులు ఉన్నారని, అలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, వెంటకమ్మ, చలీనమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థిని మృతిపై విచారణ జరిపించాలి


మాట్లాడుతున్న రాపోలు నవీన్‌కుమార్

నేరేడుచర్ల : వాంకిడి గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని చికిత్స పొందుతూ 25 రోజుల తర్వాత శైలజ మృతి చెందిందని, విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నేరేడుచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో గురుకులాల్లో పిల్లలు భూతల స్వర్గంగా పిల్లలు అమ్మ ఒడిలో ఉన్నట్లు పదిలంగా ఉండేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గురుకులాలు అస్తవ్యస్తంగా మారయని ఆరోపించారు. సమావేశంలో కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, జిలకర రామస్వామి, సతీష్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

మునగాల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయసాధనకు యువత కృషిచేయాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి డి.శిరీష కోరారు. భారత రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా మంగళవారం మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ మండల శాఖల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య, ఎల్.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఏపీఓ శైలజ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, నాయకులు కనకయ్య, శ్రీకాంత్, శ్రీను, వినయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఖాసీం పాల్గొన్నారు.


నేరేడుచర్ల : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


మునగాల : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ, నాయకులు


కోదాడ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


రాజ్యాంగ దినోత్సవం తేదీ ఆకారంలో కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

మున్సిపల్ కార్యాలయంలో..

నేరేడుచర్ల : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, మేనేజర్ యాకుబ్‌పాషా, వార్డు అధికారులు, ఆర్పీలు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల మానవహారం..

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు నేరేడుచర్ల సెంటర్‌లో మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, శౌరీ, అన్నపూర్ణ, నర్సింహారావు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

అనంతగిరి : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతగిరి మండలంలోని అమీనాబాద్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శకుంతల మాట్లాడారు. ఉపాధ్యాయులు కదారు సైదులు, శ్రీనివాసరావు, హరినాథ్, రజియా బేగం, గప్పార్, చందర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంజేఎఫ్ ఆధ్వర్యంలో..

కోదాడరూరల్ : పట్టణంలోని మసీద్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎంజేఎఫ్‌ల ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజుమాదిగ, సంఘల నాయకులు పిడమర్తి గాంధీ, వడ్డేపల్లి కోటేష్, పడిశాల రఘు, సత్యరాజు, జలెందర్, భగత్, మౌలానా, శ్రీకాంత్, నరేష్ ఉన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని, వన సేవకులను, ఉపాధి హామీ కూలీలను ఘనంగా సన్మానించారు. పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జేపీ మట్టయ్య, బిల్ కలెక్టర్ అన్వర్‌పాషా, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కోదాడ : భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ బషీర్, గుండెపంగు రమేష్, గంధం యాదగిరి, బాగ్దాద్, బాషబోయిన భాస్కర్, గంధం యాదగిరి, పిడతల శ్రీను, రాజశేఖర్, వెంకటయ్య, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం మండలంలో..

నడిగూడెం : మండల వ్యాప్తంగా మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్, మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు, ఎంపీఓ విజయలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మోష, ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐడియల్ హైస్కూల్‌లో..

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ఐడియల్ హైస్కూల్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకల్పన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వి.రమణకుమార్, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాధ, కళ్యాణి, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నవంబర్ 26 ఆకారంలో కూర్చొని రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలిపారు. తదుపరి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహానా బేగం, అధ్యాపక బృందం ఉమ, స్వాతి, సునిత, కళ్యాణి, సబీనా, సబీరా, ఫర్హాత్, పుష్పరాణి, ఉషారాణి, నాగరాణి, స్వప్న, దివ్య, రవళి, శైలజ, మృదుల, జకియ, నసీమా, షబానా, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంతో పాటు నారాయణపురం, రామాపురం జిల్లా పరిషత్ పాఠశాలలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు గుజ్జుల నరసింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎస్‌జీ శివకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


మఠంపల్లిలో గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది


హుజూర్‌నగర్ : నవంబర్ 26 ఆకారంలో కూర్చున్న మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు


కోదాడరూరల్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంజేఎఫ్ నాయకులు


అనంతగిరి : అమీనాబాద్ జెడ్పీహెచ్ఎస్‌లో క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు


నడిగూడెంలో : నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


చిలుకూరు : నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

ప్రతిఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి

- సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్


హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని జిల్లా అదనపు కోర్టు ప్రాంగణంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ న్యాయవాద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలోని అన్ని వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడి పని చేస్తాయని తెలిపారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన విషయాలతో న్యాయవాదులు, కక్షిదారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, ఏజీపీ నట్టే సత్యనారాయణ, న్యాయవాదులు ఎ.శ్రీనివాసరెడ్డి, వీజీకే మూర్తి, సీహెచ్.యాదగిరి, కె.నరసింహారావు, జె.సత్యనారాయణ, నగేష్‌రాథోడ్, కె.ప్రదీప్తి, లతీఫ్, రమణారెడ్డి, రేణుక, దీపిక, సంధ్య, అంజయ్య, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, సురేష్, పి.శ్రీనివాస్, నాగార్జున, శంకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో భోజనం పరిశీలన


మునగాలలోని కస్తూరిబా వసతి గృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ శిరీష

మునగాల : వసతి గృహాల్లో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి డి.శిరీష కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాల ఆవరణలో గల వసతి గృహాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం, నిత్యావసర సరుకులు, భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహాలలో పరిశుభ్రత పాటించి ఎటువంటి అనారోగ్యాలకు గురికాకుండా విద్యార్థులను కాపాడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉంటుందన్నారు. అనంతరం మోడల్ స్కూల్ వసతి గృహంలో స్థానిక ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులుతో కలిసి ఆమె భోజనం చేశారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి సునీతారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన భవనం కూల్చివేత

సాక్షి ఎఫెక్ట్


శిథిలావస్థకు చేరిన సివిల్ ఆసుపత్రి భవనాన్ని కూల్చివేస్తున్న అధికారులు

మునగాల : మండల కేంద్రంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో సివిల్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి కొన్నేళ్లుగా వైద్య సేవలందించారు. ఆ భవనం శిథిలావస్థకు చేరుకుని నిరుపయోగంగా ఉంటుంది. అంతే కాకుండా ఇటీవల నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అడ్డుగా ఉంది. దీంతో సాక్షి దిన పత్రికలో శిథిలావస్థలో ఉన్న సివిల్ ఆస్పత్రి భవనాన్ని తొలగించాలని పలుమార్లు కథనాలు ప్రచురితం అయ్యాయి. దీంతో జిల్లా కలెక్టర్ అనుమతితో పంచాయితీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు మంగళవారం పురాతన భవనాన్ని కూల్చివేశారు.

ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఏరియా హాస్పిటల్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో సీపీఎం జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. కరోనా సమయములో ప్రాణాలను లెక్కచేయకుండా సేవలు అందించిన శానిటరీ, హోంగార్డ్, తదితర ఔట్ సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ హామీని అమలు చేయాలని ఆయన కోరారు. ఇండ్లు లేని కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం సాయం చేయాలని, అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు బి నాగయ్య, నరసయ్య, శీను, భూపమ్మ, గోదావరి, యశోద, ఉష, పద్మ, తులసి, ఉపేంద్ర, సైదమ్మ, పద్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : విద్యుత్ సవరణ బిల్లు – 2022ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి చింతకాయల రాము కోరారు. ఈమేరకు మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయం వద్ద ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీఏఓ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, యరగాని గురవయ్య, మేకల నాగేశ్వరరావు, చప్పిడి సావిత్రి, యడ్ల విజయ్, ఎం.నాగేందర్, కె.వెంకటేశ్వర్లు, బి.శ్రీను, నాగేందర్, వీరస్వామి పాల్గొన్నారు.

శివాలయంలో ఆర్డీఓ పూజలు


మేళ్లచెరువు శివాలయంలో ఆర్డీఓ శ్రీనివాసులును సన్మానిస్తున్న ఆలయ అధికారి

మేళ్లచెరువు : కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆర్డీఓకు స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శాలువాతో ఆర్డీఓను సత్కరించారు. ఆయన వెంట తహసీల్దార్ జ్యోతి, అర్చకులు విష్ణువర్ధన్ శర్మ, ఆలయ మేనేజర్ కొండారెడ్డి ఉన్నారు.

కీతవారిగూడెంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం


పూజలు చేస్తున్న మహిళలు

గరిడేపల్లి : కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, విశేష పుష్పాలంకరణ, సహస్ర నామార్చన, మహా నివేదన, నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు మంగళవారం కొల్లు కోటేశ్వరరావు, సత్యవతి దంపతులు వారి కుమార్తె ఉదయలక్ష్మి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 500 మంది మాలధారులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మాలధారులు ఉన్నారు.

సింహగర్జన సభను విజయవంతం చేయాలి


చిలుకూరు : కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

చిలుకూరు : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించబోయే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం చిలుకూరులో సింహగర్జన కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు, మాల ఉప కులాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చేపూరి కొండలు, మాదాసు రాజు, మాదాసు చిన ముత్యాలు, గోసు శంభయ్య, వెంకటనర్సయ్య, తిరపయ్య, నాగరాజు, నారాయణ, వెంకటి, ఓబులు, తలారి పుల్లారావు, భాగ్యమ్మ, మేరి, తిరపతమ్మ, బాజీ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లో డిసెంబర్ 1న జరిగే మాలల ఆత్మగౌరవ సింహగర్జన సభను విజయవంతం చేయాలని పీవీరావు మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు కె.యోహాన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సంఘం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవం

చిలుకూరు : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులవుతున్న సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను, వన నర్సరీ సేవకులను, ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఎంపీడీఓ గిరిబాబు, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, టీఏ స్రవంతి, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్లను, ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పని పూర్తి చేసుకున్న కూలీలను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, ఎంపీఓ విజయలక్ష్మి, ఏపీఎం రామలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగాల : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మునగాల మండల కేంద్రంతో పాటు కలకోవ, నేలమర్రి గ్రామాల్లో కళాకారులు కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, నృత్యాల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.శిరీష, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఏపీఓ శైలజ, కార్యదర్శులు సంతోష్‌కుమార్, చంద్రశేఖర్, సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ ఈర్ల సాయి, సభ్యులు ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్, శంకర్, ఉపేందర్, వేణు, మంజుల, రాధ, శిరీష, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


గరిడేపల్లి : ఇంకుడుగుంత నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మండల ప్రత్యేక అధికారి


నడిగూడెం : మల్టీ పర్పస్ కార్మికుడిని సన్మానిస్తున్న అధికారులు


చిలుకూరు : ఉపాధి హామీ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

గరిడేపల్లి : ప్రజాపాలన– ప్రజా విజయోత్సవం, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంత నిర్మాణానికి మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఆశరమేష్, తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ ఆర్.సరోజ, ఏపీఓ ఆర్.సురేష్, టీఏ శిరీష, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



మునగాల : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మునగాల : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో ఈనెల 29వ తేదీన నిర్వహించబోయే సీపీఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కమిటీ సభ్యుడు నందిగామ సైదులు కోరారు. మంగళవారం మునగాల మండలంలోని కొక్కిరేణిలో సీపీఎం గ్రామ శాఖ రావులపెంట బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సమాఏవేశంలో మహాసభల పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ములకలపల్లి నాగరాజు, మంద శ్రీరాములు, షేక్ అత్తర్‌పాషా, వట్టెపు శ్రీకాంత్, రావులపెంట సైదులు, రెడ్డిబోయిన చంద్రయ్య, వట్టెపు భద్రయ్య, పాలపాటి జయరాజు, కత్తి అంజి, మిట్టగడుపుల రాములు, కామళ్ల వెంకన్న, బుజ్జయ్య పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

గరిడేపల్లి : సూర్యాపేటలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1న జరిగే సీపీఎం జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ గ్రామ కార్యదర్శి తుమ్మల సైదయ్య కోరారు. మంగళవారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సుందరి వీరరాఘవయ్య, బంగారు శ్రీనివాస్, పోలిల్లి జంగయ్య, భూతం నాగరాజు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం


అన్నదానం చేస్తున్న దాతలు, నిర్వాహకులు

అనంతగిరి : మండల కేంద్రంలోని హరిహర అయ్యప్ప ఆలయంలో ఖమ్మం పట్టణానికి చెందిన గుత్తా చంద్రశేఖర్‌స్వామి 18వ పడి సందర్భంగా, మెగలాయికోట గ్రామానికి చెందిన సింగారెడ్డి కార్తీక్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణ (వాసు గురుస్వామి) తెలిపారు. సింగారెడ్డి నారాయణరెడ్డి, అప్పిరెడ్డి, వీరయ్య, నరసింహారావు, మాలధారులు పాల్గొన్నారు.